



ESTD : 1999

విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

ఉమ్మడి నల్గొండ జిల్లా

శనివారం 09-05-2026 | పేజీలు :08


## ముగిసిన చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు

**నడిగూడెం, మే 08 ( విజన్ ఆంధ్ర):**



మండల పరిధిలోని కరివిరాల గ్రామంలో నిర్వహించిన శ్రీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. ఐదు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగిన ఈ ఉత్సవాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు .బ్రహ్మోత్సవాల చివరి రోజు సందర్భంగా కోలాట బృందాలతో స్వామివారి ఊరేగింపును వైభవంగా నిర్వహించారు. గ్రామ వీధుల గుండా సాగిన ఈ ఊరేగింపు భక్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కుందూరి రామిరెడ్డి, కమిటీ సభ్యులు గార్లపాటి శ్రీనివాస్ రెడ్డి, చింతలపాటి శ్రీనివాస్, పాతకొట్ల వెంకన్న, నక్క చంద్రం, మాజీ సర్పంచ్ నీలిమా గాంధీ, సోమగాని రామయ్య, వెంకటరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్వీయ గణనకు ఈ నెల 10 వరకు మాత్రమే అవకాశం



### జిల్లాలోని ప్రతి ఒక్కరు స్వీయ గణన చేసుకోండి అభివృద్ధికి మూలమైన జన గణంలో పాల్గొనండి జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపు

**ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో, మే 8 (విజన్ ఆంధ్ర)::** 2027 జనగణన లో భాగంగా స్వీయ గణన చేసుకునేందుకు ఈ నెల 10 వరకు మాత్రమే అవకాశం ఉందని, అందువల్ల జిల్లాలోని ప్రతి ఒక్కరు స్వీయ గణన చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.స్వీయ జనగణన పై ప్రజల్లో అవ గాహన కల్పించే నిమిత్తం శుక్రవారం ముఖ్య ప్రణాళిక అధికారి, నల్గొం డ మున్సిపల్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఎన్జీ కళాశాల నుండి క్లాక్ టవర్ వరకు నిర్వహించిన "జనగణన నడకను" జిల్లా కలెక్టర్, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య లు ఎన్ జి కళాశాల వద్ద జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం క్లాక్ టవర్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2027 జనగణంలో భాగంగా ముందుగా స్వీయ గణన ,గృహాల లెక్కింపు , జనగణన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత నెల 26 నుండి ప్రారంభమైన స్వీయ గణన ఈనెల 10 తో ముగుస్తుందని, జిల్లాలోని ప్రతి ఒక్కరు స్వీయ గణనలో పాల్గొనాలని వారి వివరాలన్నింటిని ఇవ్వాలని కోరారు. ఇంటిలో నుండే స్వీయ గణన చేసుకోవచ్చని, 16 భాషల్లోగణన చేసుకునేందుకు అవకాశం ఉందని, మొబైల్ లోనే స్వీయ గణన చేసుకోవచ్చని,ఇది చాలా సులభమని తెలిపారు. ఈ నెల 11 నుండి ఎన్యుమరేటర్లు ఇల్లిల్లుతిరిగి హౌస్ లిస్టింగ్ చేస్తారని చెప్పారు. దేశ ప్రణాళిక, భవిష్యత్తు అభివృద్ధి అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసేం దుకు జనగణన ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం పట్టణంలోని పెద్ద బండ వద్ద స్వీయ గణన పై ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ స్వీయ గణన సందర్భంగా అద్దె ఇంట్లో ఉన్న అక్కడి నుండే వివరాలను నమోదు చేసుకోవచ్చని తెలిపారు. జన గణ మన సంద ర్భం గా సరైన సమాచారం ఇవ్వాలని, ఇది భవిష్యత్తుకు ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు .జనగణన జనాభా లెక్కలకు తప్ప ఇతర దేనికి ఉప యోగించడం జరగదని, అందువల్ల ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఇంట్లో ఉన్న వారందరి వివరాలను తెలియజేయాలని, కుటుంబానికి ఒక ఎన్యుమరేషన్ ఐడి వస్తుందని,దీని ఆధారంగా ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు జనగణన జాప్యం లేకుండా త్వరత్వరగా చేసుకునేందుకు వీలవుతుందన్నారు . జిల్లాలో 20 లక్షల మంది జనాభా ఉండగా, 5,50,000 ఇండ్లు ఉన్నా యని తెలిపారు. ఇప్పటివరకు 12000 కుటుంబాలుస్వీయగణన చేసుకోవడం జరిగిందని , తక్కిన వారందరూ కూడా స్వీయ గణనలో భాగస్వాములు కావాలని పునరుద్ఘాటించారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య మాటాడుతూ స్వీయ గణన పై ప్రజలలో అవగాహన కల్పించే నిమిత్తం" జనగణన వాక్" నిర్వహించడం జరిగిం దని, అభివృద్ధికి జనాభా ఎంతో ముఖ్యమని అన్నారు.ప్రజలు ఇంటి నుండే సెల్ ఫోన్ లో స్వీయ గణన చేసుకోవచ్చని, ఇందుకు కేవలం 10 పది నిమిషాలు కేటాయిస్తే సరిపోతుం దని ,స్వీయ గణనకు రెండు రోజులు మాత్రమే అవకాశం ఉన్నందున జిల్లాలోని ప్రతి ఒక్కరు స్వీయ గణన చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ మేయర్ అష్రఫ్ అలీ, సెన్సెస్ జాయింట్ డైరెక్టర్ రఘు, సిపిఓ శ్రీనివాస్ నాయక్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శరత్చంద్ర, జిల్లా క్రీడలు యువజన సర్వీసుల అధికారి అక్బర్ అలీ, తహసిల్దార్ పరశురాం, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు, అధికారులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అర్హులందరూ కార్పొరేషన్ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

**మిర్యాలగూడ, మే 08 (విజన్ ఆంధ్ర ):**



నిరుద్యోగులు కార్పొరేషన్ ద్వారా అందించే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్ కోరారు. మిర్యాలగూడ పట్టణంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2025- 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ యువతీ యువకులలో అర్హత కలిగిన లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమాన్ని శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని జ్యోతిరావు పూలే బీసీ భవన్ లో బ్యాంకు అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమ ముఖ్యఅతిథి మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఆన్లైన్ దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ యువతీ యువకులకు బ్యాంకర్స్ అర్హత, అనుభవాన్ని బట్టి లోన్లు మంజూరు చేస్తారన్నారు. నిరుద్యోగులు అవకాశాన్ని ఉపయోగించు కోవాలన్నారు . ఈ కార్యక్రమంలో 157 మంది దరఖాస్తుదారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అవుట శీను, మర్రి అంజిబాబు, పెద్ది శ్రీనివాస్ గౌడ్, వడ్డేపల్లి శ్రీనివాస్, పుట్టపాక శ్రీనివాస్, ప్రసున్న జన్నపాల సునీత, కిరణ్ కుమార్ మెప్మా టిఎంసి పి.బక్కయ్య సిఓలు ఎం. శ్రీనివాస్,వెంకటేశ్వర్లు సతీష్ బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ మున్సిపాలిటీలో గాడి తప్పిన పాలన

### బకాయిల వసూలల్లో, రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం.

### ఇష్టారాజ్యంగా ఉద్యోగుల పనితీరు

### ఎసిబి దాడుల్లో బయటపడ్డ బాగోతం



**మిర్యాలగూడ, మే 08 ( విజన్ ఆంధ్ర ):**

నల్గొండ జిల్లామిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయనే విశ్వసనీయ సమాచారంతో గురువారం నుండి శుక్రవారం వరకు రెండు రోజులపాటు నల్లగొండ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) డి.ఎస్.పి జగదీష్ చంద్ర ఆధ్వర్యంలో జరిగిన సోదాలు పూర్తిఅయ్యాయి. శుక్రవారం సౌత్ జోన్ ఏసీబీ జాయింట్ డైరెక్టర్ పేరిట సోదాల వివరాలను వెల్లడించారు. వివరాలు ఇలా ఉన్నాయి. పన్నుల వసూళ్ల లో భారీ లోటు ఉన్నట్టు గుర్తించారు 2025-26 సంవత్సరానికి మొత్తం పన్ను అంచనా రూ. 24.86 కోట్లు,కానీ (మిగతావార్త 2వ పేజీలో )

## ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు

### అడిషనల్ కలెక్టర్ బి.హరి సింగ్



**సూర్యాపేట, మే 08 (విజన్ ఆంధ్ర ):**జిల్లాలో మే 13వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ బి.హరి సింగ్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో అడిషనల్ కలెక్టర్ చాంబర్‌లో విద్యాశాఖ అధికారులతో ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలపై విద్యా శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. మే 13 నుంచి మే 21 వరకు థియరీ పరీక్షలు జరుగుతాయని, మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9:00 నుండి 12:00 వరకు, రెండో సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2:30 నుండి 5:30 వరకు పరీక్షలు ఉంటాయని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీరు, వెలుతురు, ఫస్ట్ ఎయిడ్ ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా సిసి కెమెరాల నిఘా, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాసేలా వాతావరణం కల్పించాలని, ఇన్విజిలేటర్లు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని అడిషనల్ కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి, డిఐఈఓ బి సులోచన రాణి, బాను నాయక్, ప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చీదేళ్ళ 'సహకార' పీఠంపై సీతారాం రెడ్డి

పెన్‌పహాడ్ , మే 08( విజన్ ఆంధ్ర )



మండల కేంద్రంలోని చీదేళ్ళ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం శుక్రవారం సరికొత్త ఉత్సాహంతో కళకళలాడింది. నూతన అధ్యక్షుడిగా పగ్గాలు చేపట్టిన వెన్న సీతారాం రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుడిపూడి శోభన్ బాబు గౌడ్, ఆర్ వి ఎస్ పి ఆర్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి శోభన్ బాబు గౌడ్ నేతృత్వంలో సీతారాం రెడ్డిని ఘనంగా సత్కరించారు. శాలువాలు కప్పి, పూలమాలలతో ముంచెత్తి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా గుడిపూడి శోభన్ బాబు గౌడ్ మాట్లాడుతూ.. సీతారాం రెడ్డి లాంటి నిబద్ధత కలిగిన వ్యక్తికి బాధ్యతలు దక్కడం హర్షణీయమని, ఆయన నాయకత్వంలో చిదేళ్ళ ప్యాక్స్ జిల్లాలోనే అగ్రగామిగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.రైతుల సంక్షేమమే పరమావధిగా ఈ పాలకమండలి పని చేయాలని నాయకులు సూచిం చారు. విత్తనాలు, ఎరువుల పంపిణీలో పారదర్శకత పాటిస్తూ, సామాన్య రైతుకు సైతం ప్రభుత్వ ఫలాలు అందేలా చూడాలని కోరారు. సీతారాం రెడ్డి నాయకత్వంపై తమకు పూర్తి నమ్మకం ఉందని, ఆయన హయాంలో సహకార సంఘం మరింత బలోపేతం అవుతుందని ఆకాంక్షిం చారు.ఈ కార్యక్రమంలో నాయకులు మండవ లక్ష్మణ్ గౌడ్, జానకి రాములు, యువ నాయకులు అనిల్, సందీప్, అఖిల్ మరియు పెద్ద సంఖ్యలో రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళా

బీబీనగర్, మే08 (విజన్ ఆంధ్ర)




మండల కేంద్రంలో కుంభం ఫౌండేషన్ చైర్మన్ కుంభం కీర్తి రెడ్డి ఆధ్వ ర్యంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి సహకారంతో స్థానిక న్యూ డైమెన్షన్ స్కూలు లో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా కార్యక్రమానికి హజరైన కాంగ్రెస్ పార్టి రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ హావైసి చిస్తి , మండల పార్టి అద్యక్షులు సురకంటి సత్తి రెడ్డి , మాజి మునిసిపల్ చైర్మన్ బట్టె జహంగిరి ,బింగి నరేశ్ ,మాజి ఎంపిటీసీ గోలి నరేందర్ రెడ్డి ,, పింగల్ అన్న సేవాదల్ గౌరవ అద్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్ ,పింగల్ అన్న సేవాదల్ అద్యక్షులు ఎండీ .మోయిన్ ,తుమ్మల నరసింహ రెడ్డి ఉప్పలంచి శ్రీకాంత్ కాసుల అజయ్ కుమార్ తదితరులు పాల్గోన్నారు .

## నూతన టీ స్టాల్ ప్రారంభం

బీబీనగర్, మే08 (విజన్ ఆంధ్ర)



మండల కేంద్రానికి చెందిన ఎల్లారావు మేస్త్రి ఆధ్వర్యంలో నూతంగా ఎర్పాటు చేసిన టి స్టాల్ నీ ప్రారంబించిన కాంగ్రెస్ పార్టి రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి గారు బిబినగర్ సర్పంచి పంజాల శ్రీనివాస్ గౌడ్ , ..ఈ కార్యక్రమంలో మండల పార్టి అద్యక్షులు సురకంటి సత్తి రెడ్డి , మాజి ఎంపిటీసీ గోలి నరేందర్ రెడ్డి ,మండల మాజి కోఅప్షన్ సబ్యులు ఎండీ .అక్బరు ,ఉపసర్పంచి గోలి నరసింహ రెడ్డి ,వర్డు సబ్యులు కట్ట వినోద్ ,ఆకుల రవిందర్ ,వెంకట రెడ్డి పింగల్ అన్న సేవాదల్ గౌరవ అద్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్ ,పింగల్ అన్న సేవాదల్ అద్యక్షులు ఎండీ .మోయిన్ ,తుమ్మల నరసింహ రెడ్డి తదితరులు పాల్గోన్నారు .

## రైతులు నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకోవాలి: కెవీకే శాస్త్రవేత్త సుధీర్

గరిడేపల్లి, మే 08 ( విజన్ ఆంధ్ర):



రైతులు మంచి దిగుబడులు సాధించాలంటే నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవడం అత్యంత అవసరమని కెవీకే శాస్త్రవేత్త రాములమ్మ సూచిం చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని తిమ్మారెడ్డి గూడెం గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విద్యాల యం, తెలంగాణ వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు అవగా హన సదస్సు ఏర్పాటు చేశారు. పంటల ఉత్పత్తి నాణ్యత, దిగుబడి శాతం విత్తనాలపై ఎక్కువగా ఆధారపడి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.స్థానిక పరిస్థితులకు అనుకూలమైన, రోగనిరోధక శక్తి ఉన్న విత్తనాలను ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు. ధృవీకరించిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయడం ద్వారా పంట నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని సూచించారు.విత్తనాలను విత్తే ముందు శుద్ధి చేయడం, సరైన ఎరువులు వాడడం, సమయానికి సాగు పనులు చేపట్టడం వంటి అంశాలపై కూడా రైతులకు అవగాహన కల్పిం చారు.రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరిస్తే మంచి ఫలి తాలు సాధించవచ్చని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రాజు నానో యూరియా, నానో డిఏపి లను వినియోగించుక ోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మహిత, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా..భాస్కర్, ఉప సర్పంచ్ రష్మిత, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పెన్‌పహాడ్‌లో వైభవంగా హాఖీఖ వేడుక

పెన్‌పహాడ్, మే 08 ( విజన్ ఆంధ్ర)



మండల కేంద్రానికి చెందిన మాజీ కో-ఆప్షన్ మెంబర్ షేక్ రఫీ కుమారులు షేక్ అస్లాం, షేక్ అన్సర్ ల హాఖీఖ వేడుక శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ శుభకార్యానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుముల సురేష్ రావు, స్థానిక గ్రామ సర్పంచ్ ఒగ్గు రవి ముఖ్య అతిథులుగా హాజరై సందడి చేశారు.ఈ సందర్భంగా వారు చిన్నారులను ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్ర మంలో మండల ఐ ఎన్ టి యూసి అధ్యక్షులు చనగాని రాంబాబుగౌడ్, నాయకులు షేక్ సైదులు, మున్న కొమ్ములు, మహేష్, వెంకటేష్, సునీల్ మరియు ఇతర కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

### యవన్ ను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

మిర్యాలగూడ, మే 08,( విజన్ ఆంధ్ర ):



హైదరాబాద్ నగర నడిబొడ్డున గురువా రం రాత్రియవన్ అనేయువకుడు కులాం తర ప్రేమలో ఉన్నందుకు యువతీ సోదరులు, బంధువులు ప్లాన్ ప్రకారం క్రూరహత్య చేశారని తక్షణమే ఆ హంత కులను కఠినంగా శిక్షించాలని కేవిపిఎస్ మిర్యాలగూడకమిటిరాష్ట్రపోలీసు ఉన్నాత ధికారులను డిమాండ్ చేసింది.శుక్రవ ారం కెవిపిఎస్ రాష్ట్ర కమిటి సభ్యుడు రెముడాల పరుశురాములు మాటా ్లడుతూ ప్రేమించాడనే కారణంతో హత్య చేయడం శోచనీయమన్నారు. హిందూ సమ్మేళనాలు నిర్వహిస్తున్న ఆర్ ఎస్ ఎస్ ఈ హత్య ను ఎందుకు ఖండించట్లేద న్నారు. హిందువులు ప్రియబంధువులు అయితే ఎందుకు ఈ హత్య జరిగిందనీ ప్రశ్నించారు. రాష్ట్రం లో ఇప్పటి వరకు సుమారు 150 కుల దురహంకార హత్యలుజరిగాయన్నారు ఇప్పటికైనా కులాంతర వివాహిత రక్షణ చట్టం చేయాలనీ డిమాండ్ చేశారు. యవన్ ను హత్య చేసిన దుండగులను పోలీసులు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. యవన్ కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## మిర్యాలగూడ మున్సిపాలిటీలో గాడి తప్పిన పాలన

(మొదటిపేజీ తరువాయి)

వసూలైనది కేవలం రూ.9.17 కోట్లు మాత్రమే,అంటే రూ.15.68 కోట్లు బకాయిగా మిగిలాయి.దీనివల్ల ప్రభుత్వానికి భారీ ఆదాయ నష్టం జరిగింది.షాపుల పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం కనిపించింది.2025-26లో మున్సిపాలిటీలో 1,756 షాపులు ఉండగా పన్ను అంచనా రూ.43.3 లక్షలు,కానీ వసూలైనది రూ.28.35 లక్షలు మాత్రమే,ఇంకా రూ.14.95 లక్షలు బకాయిగా ఉన్నాయి.2026-27లో 1,783 షాపులకు రూ.36.18 లక్షలు అంచనా వేయగా, కేవలం రూ.15.01 లక్షలు మాత్రమే వసూల య్యాయి,రూ.21.17 లక్షలు బకాయిగా ఉన్నాయి.అనధికార నిర్మాణాలపై చర్యల తీసుకోవడంలో లోపాలు గుర్తించారు. 2025-26లో మొత్తం 54 ఫిర్యాదులువచ్చాయిచాలా కేసుల్లో నోటీసులు ఇచ్చినా, గడువు ముగిసినా తదుపరి చర్యలు తీసుకోలేదని గుర్తించారు.డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న తనిఖీల సమయంలో అనుమతి లేకుండా గైర్హాజరు కావడం పై ఆగ్రహంవ్యక్తం చేశారు.పెన్షన్, జనన-మరణధృవపత్రాల జారీలో ఆలస్యం జరుగుతుందని గుర్తించారు.116 జనన దరఖాస్తులు, 1 మరణ దరఖాస్తు 7 రోజుల గడువు దాటినా పెండింగ్‌లో ఉన్నతెలు గుర్తించారు.పోర్టల్‌లో ఎంట్రీలు లేక 1,820 పెన్షన్ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు గుర్తించా మన్నారు.టౌన్ ప్లానింగ్ రెవెన్యూ 2024-25లో రూ.3.29 కోట్లు ఉంటే 2025-26లో రూ.3.05 కోట్లకు పడిపోయింది.మ్యూటేషన్ దరఖాస్తు ల్లోనూ భారీ పెండెన్సీటీ ఉంది.2025-26లో 86 దరఖాస్తుల్లో 61 పెండింగ్‌లో ఉన్నాయి.2026-27లో 34 అనుమతులు ఇచ్చినట్లు చూప ినా, అసలు 18 దరఖాస్తులే వచ్చినట్లు రికార్డుల్లో ఉండటం గమనార్హం. రికార్డుల నిర్వహణలో కూడా తీవ్ర నిర్లక్ష్యం కనిపించింది.బిల్డింగ్ పర్మిషన్, లేఅవుట్, ఎన్‌క్రోచ్‌మెంట్ రిజిస్టర్లు సరిగా నిర్వహించలేదు.కొన్ని రిజిస్టర్లపై అధికారుల సంతకాలు కూడా లేకపోవడం నిర్లక్ష్యానికి పరాకాష్టగా పేర్కొంటున్నారు.21 రోజుల గడువు దాటినా బిల్డింగ్ పర్మిషన్ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.అనధికార నిర్మాణాలపై వచ్చిన 54 ఫిర్యాదులు చర్యల్లేకుండానే ఉండిపోయాయి నట్లు గుర్తింపు.ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు 4,638 పెండింగ్‌లో ఉండగా, సుమారు రూ.15 కోట్లు వసూలు కాకుండా ఉన్నాయి.కార్యాలయంలో క్యాష్ రిజిస్టర్ నిర్వహణ కూడా లేదు. ఔట ్సోర్సింగ్ ఉద్యోగుల జీతాలపై కూడా అనుమానాలున్నాయి.హాజరు రిజిస్టర్ లో కొందరు ఉద్యోగులు గైర్హాజరైనట్లు ఉన్నప్పటికీ, పూర్తి నెల జీతాలు తీసుకున్నట్లు రికార్డులుచూపుతున్నాయి.మున్సిపల్ వాహనాల వినియోగా నికి ఇందన వినియెగానికి నెలకు సుమారు 19.33 లక్షలు ఖర్చు చేస్తున్నప్పటి ఎలాంటి రికార్డ్స్ లు గానీ, సంబంధించిన లాగ్‌బుక్స్ నిర్వహిం చట్లేదని గుర్తించినట్లు తెలిపారు.ఈ అంశాలపై ప్రభుత్వానికి నివేదిక సమ ర్పించి, సంబంధిత మున్సిపల్ అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని సిఫారసు చేస్తామని వెల్లడించారు. ఈ దాడులపై మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ మాట్లాడుతూ సాధారణ తనిఖీల్లో భాగంగానే ఏసీబీ అధికారులు సోదాలు చేశారని, గత రెండు దశాబ్దాలుగా ఉన్న బకాయిలపై గుర్తిం చారని, తాను బాధ్యతలు తీసుకున్న నాటి నుండి కార్యాలయ నిర్వహణ గాడిలో పెట్టేందుకుప్రయత్నిస్తున్నానని, ఎక్కడ అవినీతి జరిగినట్టు బయటపడలేదని తెలిపారు.

## పశు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

మునగాల, మే08 (విజన్ ఆంధ్ర)



మునగాల మండలం తిమ్మారెడ్డిగూడెంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు వుల గర్భకోశ సంబంధిత వ్యాధుల నివారణకు ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పశువైద్యులు పాల్గొని ఆవులు, గేదెలకు గర్భ కోశ సమస్యలు, వంధ్యత్వం, ప్రసవానంతర సమస్యలు వంటి అంశాలపై పరీక్షలు నిర్వహించి చికిత్సలు అందించారు. పశువుల్లో గర్భధారణ శాతం పెంచేందుకుసరైన పోషకాహారం, సమయానికి టీకాలు, పరిశుభ్రత పాటిం చడం ఎంత ముఖ్యమో రైతులకు వివరించారు. అలాగే కృత్రిమ గర్భధారణ విధానం, పశువుల సంరక్షణపై అవగాహన కల్పిం చారు. ఈ శిబిరంలో 36 మేలుజాతి పశువులు, దూడలను పరిశీలించి చికిత్స అందించారు. రైతులకు సబ్సిడీపై గడ్డి గింజలను పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో ఉపసర్పంచ్ రష్మిత మండల పశు వైద్యాధికారులు భాస్కర్, మమత,హరిత, ఏవో రాజు, సైంటిస్ట్ రాములమ్మ, ఏఈవో మహిత పాల్గొన్నారు.

## విద్యుత్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో మే డే కార్యక్రమం

**నకిరేకల్ మే 8 (విజన్ ఆంధ్ర**




ప్రపంచ కార్మిక దినోత్సవం "మేడే"కార్యక్రమం లో భాగంగా శుక్రవారం కట్టంగూర్ సెక్షన్ ఆఫీస్ ముందు, కేతపల్లి సెక్షన్ ఆఫీస్ ముందు, నకిరేకల్ సెక్షన్ ఆఫీస్ ముందు తో పాటు నకిరేకల్ సెంటర్ లో ఉన్న 1104 యూనియన్ అరుణ పతాకాన్ని యన్. వెంకటయ్య, జిల్లా కార్యదర్శి మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో నింగికి ఎగరేసి అత్యంత ఘనంగా అంబురాన్ని అంటే సంబురాలు నడుమ మేడే వేడుకలు నిర్వహించిడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వెంకటయ్య మాట్లాడు తూ 76 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఏ పార్టీకి అనుబంధం లేకుండా నిరంతరం కార్మిక శ్రేయస్సు కోసం పోరాడుతూ, విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కరించడంలో ముందుంటూ విద్యుత్ శాఖలో మెజారిటీ సంఘం గా తెలంగాణ రాష్ట్రం విద్యశాఖలో ఉండటం గర్వంగా ఉందని అని పేర్కొనారు. ఈ కార్యక్రమనికి జిల్లా కార్యనిర్వక అధ్యక్షులు టి శ్రీనివాస్ , డివిజన్ అధ్యక్షుడు పురం రాంబాబు డివిజన్ కార్యనిర్వాక అధ్యక్షులు డెంకాల సత్యనారాయణ డివిజన్ కార్యదర్శి ఆర్ బాలు కంపెనీ నాయకులు ముత్తయ్య జగదీష్ సబ్ డివిజన్ లీడర్ వెంకటయ్య మరియు నాయకులు తిరుపతయ్య, లక్ష్మీ నరసయ్య,ప్రవీణ్,సైదులు, శ్రీనివాస చారి, లింగారెడ్డి, ఆర్ వెంకటేశ్వర్లు, చిరంజీవి, పరమేష్, యాదగిరి రెడ్డి, శంకర్రావు, దయాకర్ రెడ్డి మరియు ఆర్టిజెన్స్ మరియు బిల్ రిడర్స్ అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తలసేమియా రహిత సమాజం కోసం కృషి చేద్దాం

**మునగాల మే08 (విజన్ ఆంధ్ర)**



తలసేమియా వంటి జన్యుపరమైన రక్త సంబంధిత వ్యాధిని నిర్మూలించేందుకు సమాజం మొత్తం కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని సామాజిక ఆరోగ్య అధికారి వి. వినోద్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ తలసేమియా దినోత్సవం సందర్భంగా గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యువత వివాహానికి ముందు రక్త పరీక్షలు చేయించుకోవడం ద్వారా తలసేమియా వ్యాధి వ్యాప్తిని నియంత్రించవచ్చు.తలసేమియా బాధితులు జీవితాంతం రక్త మార్పిడి (బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూషన్)పై ఆధారపడాల్సి వస్తుంది. అందువల్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత కీలకం. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా బాధితులకు సహాయం చేయవచ్చు.ఆరోగ్య శాఖలు, స్వచ్ఛంద సంస్థలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి. తలసేమియా రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను గుర్తించి ముందుకు రావాలి. వివాహానికి ముందు దంపతులు జెనెటిక్ కౌన్సిలింగ్ రక్త పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధిని అరికట్టవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పల్లెదవన వైద్యాధికారి పూజ మాధురి, ఎమ్ఎల్ హెచ్ పి దివ్య, హెల్త్ అసిస్టెంట్ సురేష్, ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**మునుగోడు, మే 08( విజన్ ఆంధ్ర):** మునుగోడు మండల పరిధి లోని చీకటిమామిడి గ్రామానికి చెందిన పగిళ్ల అంజయ్య గురువారం రోజున అనారోగ్యంతో మరణించారు, విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ తాటికొండ సైదులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, 5000 ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో.యువకులు, , పాల్గొన్నారు.

## గురవయ్య కుటుంబానికి "భీమ్ హోం" హామీ స్వేరోస్ ఫౌండర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్

**చిలుకూరు, మే 08 ( విజన్ ఆంధ్ర):**



స్వేరోస్ సంస్థ క్రియాశీలక కార్యకర్త ఆటో డ్రైవర్ కందుకూరి గురవయ్య స్వేరో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కుటుంబ సభ్యులను స్వేరోస్ ఫౌండర్ డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ శుక్రవారం పరా మర్శించి, గురవయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గురవయ్య లాంటి నిస్వార్థ కార్యకర్తలు స్వేరోస్ ఉద్యమానికి పునాదిరాళ్లు. ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటూనే సొంత ఖర్చులతో రాష్ట్రమంతా తిరిగి స్వేరో భావజాలాన్ని ప్రచారం చేశారు. భార్య మరణించినా ఇద్దరు పిల్లలను ఒంటరి తండ్రిగా పెంచిన ఆయన త్యాగం మరువలేనిది అని కొనియాడారు. అలాగే పిల్లల చదువు బాధ్యత కూడా స్వేరోస్ సంస్థ తీసుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు. గురవయ్య ఆశయ సాధన కోసం మనమంతా పనిచేయడమే ఆయనకు నిజమైన నివాళి అని ఆయన కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటాం" అని ప్రవీణ్ కుమార్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ రాష్ట్ర చీఫ్ కన్వీనర్ బల్గూరి దుర్గయ్య , సీనియర్ నాయకులు చడపంగు రవి, జిల్లా అధ్యక్షుడు బొల్లికొండ వీరాస్వామి, నాయకులు కందుకూరి ఉపేందర్ , ముదిగొండ చిరంజీవి, కందు కూరి శ్రీను, ముదిగొండ నాగయ్య కందుకూరి లక్ష్మయ్య, కందుకూరు వెంకటేశ్వర్లు, కందుకూరి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

**ఆత్మకూర్(ఎం), మే 8 (విజన్ ఆంధ్ర):**



సర్వేపల్లి గ్రామంలో చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలకు మంచినీటిని అందుబాటులోలోకి తేవడం మంచి ఆలోచన ప్రజలందరూ ఈ అవకాశం ఉపయోగించుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి ఇంజ నరేష్ ఉపసర్పంచ్ ఏషాబోయిన వెంకటేష్ ఆశబోయిన రవి స్వామి వార్డు మెంబెర్స్ పంది మహేష్ కొమ్ము స్వామి మాధవి మార్కెండియా గ్రామ యువకులు గ్రామ పెద్దలు గ్రామ పంచాయతి సిబ్బంది కారోబార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు

**నడిగూడెం, మే 08 ( విజన్ ఆంధ్ర):**



మండల పరిధిలోని కరివిరాల గ్రామంలో నిర్వహించిన శ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. ఐదు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగిన ఈ ఉత్సవాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.బ్రహ్మోత్సవాల చివరి రోజు సందర్భంగా కోలాట బృందాలతో స్వామివారి ఊరేగింపును వైభవంగా నిర్వహించారు. గ్రామ వీధుల గుండా సాగిన ఈ ఊరేగింపు భక్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కుందూరి రామిరెడ్డి, కమిటీ సభ్యులు గార్లపాటి శ్రీనివాస్ రెడ్డి, చింతలపాటి శ్రీనివాస్, పాతకొట్ల వెంకన్న, నక్క చంద్రం, మాజీ సర్పంచ్ నీలిమా గాంధీ, సోమగాని రామయ్య, వెంకటరెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా 'హాఖీఖ' వేడుకలు చిన్నారులను ఆశీర్వదించిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

**పెన్ పహాడ్, మే 8 (విజన్ ఆంధ్ర )**



మండల కేంద్రంలోని మాజీ కోఆప్షన్ మెంబర్ షేక్ రఫీ నివాసం శుక్రవారం ఒక అద్భుతమైన వేడుకకు వేదికైంది. రఫీ కుమారులు అస్లాం, అన్సర్ల 'హాఖీఖ' వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకకు మాజీ మంత్రివర్యులు, ప్రస్తుత శాసనసభ సభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేయడంతో అక్కడ పండగ వాతావరణం నెలకొంది. జగదీశ్వర్ రెడ్డి రాకతో ఒక్కసారిగా రాజకీయ సందడి నెలకొంది. షేక్ రఫీ కుటుంబ సభ్యులు ఆయనకు గులాబీ పుష్పగుచ్ఛాలతో, ఆత్మీయ ఆలింగనాలతో అపూర్వ స్వాగతం పలికారు. అపార అనుభవం ఉన్న నాయకుడు తమ ఇంటికి రావడం పట్ల రఫీ కుటుంబం హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. వేడుకలో భాగంగాజగదీశ్వర్ రెడ్డి చిన్నారులు అస్లాం, అన్సర్‌లను ఆత్మీయంగా దగ్గరకు తీసుకొని, వారి ఉజ్వల భవిష్యత్తును కాంక్షిస్తూ నిండు మనసుతో ఆశీర్వదించారు. వేడుకలో అగ్రనేత పాల్గొనడం ఆయనకున్న ప్రజాదరణకు, కార్యకర్తలపై ఆయనకున్న ప్రేమకు నిదర్శనంగా నిలిచింది. ముఖ్య నేతల సమక్షం.. ఈ అద్భుత ఘట్టంలో ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ పార్టీ హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒంటెద్దు నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ నెమ్మది బిక్షం, పిఏసిఎస్ చైర్మన్ వెన్న సీతారాం రెడ్డి, చివ్వెంల మండల అధ్యక్షులు బాషా, మాజీ సర్పంచులు నెమ్మది నగేష్, షేక్ షరీఫ్, బొబ్బయ్య, మండల నాయకులు తూముల ఇంద్రసేనారావు, నెమ్మది కృష్ణ, దాసరి శ్రీను, గోపి, సతీష్, రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరం

**నడిగూడెం, మే 08 (విజన్ ఆంధ్ర):**



ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నడిగూడెం మండలం రామాపురం గ్రామంలో శుక్రవారం పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సమగ్ర ఉచిత పశువైద్య చికిత్స, అవగాహన శిబిరం నిర్వహించారు. కార్యక్రమాన్ని రామాపురం సర్పంచ్ బూతుకూరి వెంకటరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని గర్భకోశ వ్యాధులు రాకుండా ముందస్తు చికిత్సలు చేయించుకోవాలని, తద్వారా పాల దిగుబడి పెంచుకోవచ్చని సూచించారు. పాడి రైతులకు పాలు సరైన ధరకు విక్రయించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. మండల పశువైద్యాధికారి బి. అఖిల మాట్లాడుతూ పాడి పశువుల్లో వచ్చే వ్యాధుల లక్షణాలు, వాటి గుర్తింపు, కృత్రిమ గర్భధారణ, పశుగ్రాస పెంపకం, ఎండాకాలంలో పశువుల సంరక్షణ తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన మేలుజాతి దూడల ప్రదర్శన నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను సర్పంచ్, ఉపసర్పంచ్ చేతుల మీదుగా రైతులకు అందజేశారు. అలాగే 75 శాతం సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలను పంపిణీ చేశారు. శిబిరంలో మొత్తం 62 పశువులకు వైద్య చికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో సిరిపురం పశువైద్యాధికారి ఎం. రవికుమార్, పశువైద్య సిబ్బంది సైదులు, గోపాలమిత్ర సూపర్వైజర్ హెచ్. నిది, సబ్బంది కరణాకర్ రెడ్డి, నాగేశ్వరరావు, వెంకటరమణ, శ్రీను, గోపాలమిత్రలు రామకృష్ణ, నర్సింహారావు, పశుమిత్రులు మహేష్, నరేష్, గోవర్ధన్, తేజ, రైతుసంఘం నాయకులు వీరాంజనేయులు, పాడి రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుంది

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలే గద్దె దింపుతారు

## బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రకార్యదర్శి ఆర్ ఎస్ వి ప్రవీణ్ కుమార్

**నడిగూడెం, మే 08 (విజన్ ఆంధ్ర):**



తెలంగాణలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని, రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్వీ ప్రవీణ్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు. శుక్రవారం నడిగూడెంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ అరాచక పాలనను గద్దె దించాలని కోరుకుంటున్నారని అన్నారు.రాష్ట్రంలో మాజీ డీజీపీ భార్య హత్యకు గురికావడం, కరీంనగర్‌లో పట్టపగలు జువెలరీ షాప్‌లో దొంగతనం జరగడం వంటి ఘటనలు శాంతిభద్రతలు ఎంత దారుణంగా ఉన్నాయో చెప్పే ఉదాహరణలని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు జరుగుతున్నా ప్రభుత్వం నేరస్తులను పట్టుకోవడంలో విఫలమైందని విమర్శించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర శాంతిభద్రతల కంటే ఢిల్లీకి మూటలు పంపడంపైనే ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారని ఆరోపించారు.రాష్ట్రాన్ని కాంట్రాక్టర్ల రాజ్యంగా మార్చేశారని, ముఖ్యంగా కొందరు రెడ్డి వర్గాలకు చెందిన కాంట్రాక్టర్లకే భారీ పనులు కట్టబెడుతున్నారని ఆరోపించారు. 2022లో వరంగల్ బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తన నియోజకవర్గంలో ఎంతమంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కాంట్రాక్టర్లకు పనులు ఇచ్చారో ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి బినామీ కాంట్రాక్టర్లకు కోట్ల రూపాయల పనులు అప్పగిస్తున్నారని ఆరోపించారు.రాష్ట్రంలో మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని, ప్రజల ప్రాణాలు, ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కోదాడలో ఇటీవల జరిగిన దారుణ ఘటనలు, దళిత యువకులపై దాడులు రాష్ట్ర పరిస్థితికి నిదర్శనమని అన్నారు. హోంశాఖ బాధ్యతలు నిర్వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి వెంటనే హోం మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ఓటుకు నోటు కేసులో జైలుకు వెళ్లిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతూ బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు కేసులు పెట్టించి జైలుకు పంపాలని చూస్తున్నారని విమర్శించారు. కరీంనగర్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిపై జరిగిన దాడి అన్యాయమని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీ రెండూ ఒకటేనని, ప్రజలను మోసం చేసే రాజకీయాలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు.ప్రజల కోసం పోరాడే బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు కేసులు పెట్టి అణగదొక్కాలని చూస్తున్నప్పటికీ ప్రజలు అన్నింటిని గమనిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించే రోజు ఎంతో దూరంలో లేదని, తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పళ్ళ నర్సిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు భువనగిరి ఉపేందర్, కాసాని ఉపేందర్, మండల సమన్వయకర్త అనంతుల ఆంజనేయులు, మైనార్టీ నాయకులు జలీల్ అహ్మద్, ఉద్యమకారుడు దున్న ప్రవీణ్, నాయకులు మేకల గంగరాజు, తంగేళ్ల మహేష్, ఎస్కే జాన్ షరీఫ్, కంభంపాటి నాగేశ్వరరావు, బీరవెల్లి జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీశ్‌రావుపై కాంగ్రెస్ నేతల మండిపాటు

## అసత్య ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న హరీశ్‌రావు

## బాధ్యతాయుతంగా మాట్లాడాలని కాంగ్రెస్ నేతల సూచన

**కోదాడ, మే 08 (విజన్ ఆంధ్ర):**



మాజీ మంత్రి హరీశ్‌రావు తీరు "దొంగే దొంగ" అన్న చందంగా ఉందని కాంగ్రెస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలపై హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలను లెఫ్ట్ కెనాల్ మాజీ ఛైర్మన్ టీపిసిసి డెలికేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజల్లో గందరగోళం సృష్టించేలా అసత్య ఆరోపణలు చేస్తూ రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిన నాయకులు వ్యక్తిగత విమర్శలకు దిగడంతగదన్నారు. ప్రజలుఅన్నింటిని గమనిస్తున్నారని, వాస్తవాలు తెలుసుకునే స్థాయిలో ఉన్నారని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు చేసిన సేవల గురించి చెప్పకుండా ఇప్పుడు ఆరోపణల రాజకీయాలకు పాల్పడటం సరైంది కాదన్నారు.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పద్మావతి రెడ్డి ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న నాయకులని, వారి ప్రతిష్టను దెబ్బతీసేలా మాట్లాడటం దురుద్దేశపూరితమని అన్నారు. రాజకీయ పబ్బం గడుపుకునేందుకే హరీశ్‌రావు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా హరీశ్‌రావు బాధ్యతాయుతంగా వ్యవహరించి వాస్తవాల ఆధారంగా మాట్లాడాలని సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మాజీ సర్పంచ్ పార సీతయ్య, శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు తుమాటి వరప్రసాద్ రెడ్డి , ఇర్ల సీతారాం రెడ్డి, అనంతగిరి మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు కందుల కోటేశ్వరరావు, నాగేంద్రమ్మ, చైతన్య, వంగూరు గోపి, చలపాటి శివకృష్ణ, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవల్లి బాల్రెడ్డి, తుమాటి నాగిరెడ్డి, సుందరి వెంకటేశ్వర్లు, షేక్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ తహశీల్దార్ వాజిద్ అలీకి ఆకస్మిక బదిలీ

## నూతన తహసిల్దార్ గా సంతోష్ కిరణ్



**కోదాడ, మే 08 (విజన్ ఆంధ్ర):** కోదాడ తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న వాజిద్ అలీకి ఆకస్మికంగా బదిలీ ఉత్తర్వులు జారీ అయినట్లు సమాచారం. ఆయనను కలెక్టరేట్‌కు బదిలీ చేసినట్లు అధికార వర్గాల్లో చర్చ జరుగుతోంది. గత రెండేళ్లుగా కోదాడ తహశీల్దార్‌గా పనిచేస్తూ పరిపాలనలో చురుకైన పాత్ర పోషించిన వాజిద్ అలీకి హఠాత్తుగా బదిలీ జరగడం విశేషంగా మారింది.ప్రస్తుతం ఈ బదిలీ వ్యవహారం రెవెన్యూ శాఖలో హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా బదిలీలు సీజన్‌కు అనుగుణంగా జరుగుతుంటే, ఈసారి ఎలాంటి ముందస్తు సంకేతాలు లేకుండానే ఉత్తర్వులు రావడం పలు అనుమానాలకు తావిస్తోంది. అంతర్గత పరిపాలనా కారణాలా? లేక ఇతర ఒత్తిళ్ల ఫలితమా? అన్న చర్చలు ఉద్యోగ వర్గాల్లో వినిపిస్తున్నాయి.ఇక వాజిద్ అలీ స్థానంలో గతంలో అనంతగిరి తహశీల్దార్ కార్యాలయంలో పనిచేసిన సంతోష్ కిరణ్‌ను నియమించనున్నట్లు సమాచారం. అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉన్నప్పటికీ, కొత్త తహశీల్దార్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.ఈ పరిణామంతో కోదాడ రెవెన్యూ వ్యవస్థలో మార్పులు చోటుచేసుకునే సూచనలు కనిపిస్తున్నాయి. కొత్త అధికారితో పరిపాలన ఎలా ఉండబోతుందన్న ఆసక్తి స్థానిక ప్రజల్లో నెలకొంది.

# కొత్తపల్లి వెంకన్న మృతి బాధాకరం

**నడిగూడెం, మే 8 (విజన్ ఆంధ్ర):**



మండల పరిధిలోని సిరిపురం గ్రామానికి చెందిన కొత్తపల్లి వెంకన్న మృతి బాధాకరమని కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి వేపూరి సుధీర్ అన్నారు. శుక్రవారం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన వెంకన్న మృత దేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మొక్క లక్ష్మీ వీణబిక్షపతి, మాజీ ఎంపీటీసీ శెట్టి జ్యోతి సతీష్, గ్రామ శాఖ అధ్యక్షులు పోలంపల్లి వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ కొత్తపల్లి రమేష్, ఉపేందర్, సురేష్, స్టాలిన్, సురేందర్ తదితరులు పాల్గొని వెంకన్నకు నివాళులర్పించారు.

# పిఎసిఎస్ చైర్పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన నెల్లూరి ఉషారాణి

**అనంతగిరి, మే 08 (విజన్ ఆంధ్ర):**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు కాల పరిమితి పూర్తయిందని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించిన సంగతి తెలిసినదే. రాష్ట్రంలో పాలకవర్గాల పునరుద్దీకరణప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో పాత పాలకవర్గాలనే నియమిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీచేసింది.ఈ ఉత్తర్వులు ప్రకారం గొండ్రియాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము నందు చైర్ పర్సన్ గా నెల్లూరి ఉషారాణి, డైరెక్టర్లు బాధ్యతలు స్వీకరించనైనది. సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మీ అందరి నాయకత్వంలో రైతులకు, గ్రామ అభివృద్ధికి మరింత సేవ చేసి సంఘం మరింత అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కలకొండ లచ్చయ్య, డైరెక్టర్లు నాగయ్య, నరసింహారావు, కొండలు, వెంకటప్పయ్య, పూర్ణయ్య, వైస్ సర్పంచి బండ్ల రమేష్, మాజీ ఎంపీటీసీ మన్నెం కృష్ణవేణి హరీష్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎడ్లపల్లి రామారావు, తిరుమలరావు, పిఎసిఎస్ సిబ్బంది, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నట్టల నివారణ మందులు పంపిణీ

**భూదాన్ పోచంపల్లి మే 8 విజన్ ఆంధ్ర :**



తెలంగాణ ప్రభుత్వము చేపడుతున్నటువంటి ప్రజాపాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలోభాగంగా మండల పరిధిలోని దంతూరు గ్రామంలో ఋాణూ ఆధ్వర్యంలో శుక్రవారం పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స మందులు మేలు జాతి దూడల ప్రదర్శన దూడలకు నట్టల నివారణ మందులు మరియు గడ్డి విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోరుగంటి సువర్ణ రవీందర్ ఉప సర్పంచ్ బింగి పూజ శివప్రసాద్ వార్డు సభ్యులు పల్లెర్ల రమేష్ కంబాలపల్లి సత్తయ్య పశువర్ధక శాఖ సహాయ సంచాకులు డాక్టర్ శ్రీనివాస్ గారు మండల అగ్రికల్చర్ ఆఫీసర్ శైలజ గారు డాక్టర్ అశోక్ బాబు రఘు కిషోర్ శ్రీనివాస్ పశు వైద్య సిబ్బంది గోపాలమిత్రలు పాడి రైతులు పాక మల్లయ్య , పాక నరసింహ పాక గోపయ్య, కంబాలపల్లి చంద్రయ్య. దోటి వెంకటేష్ కొత్త సురేష్ లంగారు జంగయ్య పశువుల కాపరులు పాల్గొన్నారు.

## మే 10న జరగబోయే ప్రధాని నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలి దేశం కోసం మోడీ మోడీ కోసం మనం అనే నినాదంతో ప్రతి కార్యకర్త పనిచేయాలి

**కోదాడ, మే 08 (విజన్ ఆంధ్ర):**



ప్రధానమంత్రి దేశంలో మూడోసారి వెన్నకైన తర్వాత మొదటిసారి మే 10న హైదరాబాదుకు వస్తున్నారు. హైదరాబాదులోని పేరడే గ్రౌండ్ లో జరగబోయే ప్రధాని నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలని బిజెపి సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు మల్లెబోయిన వెంకటేష్ బాబు అన్నారు. శుక్రవారం బిజెపి రాష్ట్ర నాయకులు మల్లెబోయిన అంజి యాదవ్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకటేష్ బాబు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ గాలి వీస్తుందని రాబోయే రోజులలో తెలంగాణలో కూడా నరేంద్ర మోడీ గాలి వీస్తాదని అన్నారు. ఆదివారం హైదరాబాదులో జరిగే నరేంద్ర మోడీ బహిరంగ సభను జయప్రదం చేయడానికి ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని గుర్తు చేశారు. దేశం కోసం మోడీ-మోడీ కోసం మనం అనే నినాదంతో తెలంగాణలో బిజెపి పార్టీని బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై పని చేయాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య, నూనె సులోచన, కోదాడ మండల పార్టీ అధ్యక్షుడు గాదరి పుల్లారావు, అనంతగిరి మండల పార్టీ అధ్యక్షుడు చింతకుంట్ల సతీష్, ఓరుగంటి పురుషోత్తం, చిలుకూరు శ్రీనివాసరావు, జల్లా జనార్దన్ రావు, భూమ శ్రీను, వాంకుడోత్ రమేష్ నాయక్, వార్డ్ మెంబర్ కొండయ్య, నాగరాజు పాల్గొన్నారు.

## శివారెడ్డి గూడెం ఐకెపి సెంటర్ పరిశీలన

**భూధాన్ పోచంపల్లి మే 8 (విజన్ ఆంధ్ర) :**



మండల పరిధిలోని శివారెడ్డి గూడెం గ్రామ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన సివిల్ సప్లై రాష్ట్ర పబ్లిక్ రిలేటివ్ ఆఫీసర్ కుమార్ ఉన్న స్థితిగతులను పరిశీలించారు మండలంలోని శివ రెడ్డిగూడెం గ్రామంలో గల మోడల్ ఐకెపి సెంటర్ ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఐకెపి నిర్వహణ దాన్యం కొనుగోలు తీరు మార్కెట్లో రైతులకు అందిస్తున్న సౌకర్యాలు ధాన్యం శుద్ధి తో పాటు నిర్వహణ తూకం కొనుగోళ్ల తీరును అధికారులతో అటు రైతులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి రోజా రమణి, ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ బొక్క మల్లారెడ్డి, ఏపిఎం తవార్య నాయ క్, ఆరే వెంకట్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## రజక కార్పొరేషన్ చైర్మన్‌గా అజయ్ కుమార్ నియామకం పట్ల హర్షం

చిట్యాల, మే 08 (విజన్ ఆంధ్ర);



తెలంగాణరాష్ట్రంలో సుమారు 9 లక్షల జనాభా ఉండి కూడా గత ప్రభు త్వాల కాలంలో సరైన గుర్తింపుకు నోచుకోని రజక సామాజిక వర్గానికి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సముచిత గౌరవం లభించిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి మహేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రజక సమాజం గర్వించేలా వాషర్ మాన్ కార్పొరేషన్ చైర్మన్‌గా దాసరి రాజు అజయ్ కుమార్‌ను నియమించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రజకుల ఆత్మగౌరవాన్ని పెంపొందించేలా ఈ నిర్ణయం తీసు కున్నందుకు గాను తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బీసీ సంక్షేమ శాఖ మంత్రికి రజక జాతి తరపున ఆయన ప్రత్యేక కృతజ్ఞ తలు తెలియజేశారు.

## సాగునీటి వినియోగంలో రైతులు బాధ్యతగా వ్యవహరించాలి

**అక్రమ నీటి తరలింపులు మట్టి తవ్వకాలపై చర్యలు తప్పవు**

**గుండాల, మే 8 (విజన్ ఆంధ్ర):**



గుండాల మండలంలో ప్రజాపాలన ప్రగతి పరిశీలన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో గుండాల రైతు వేదికలో నిర్వహించిన సమావేశంలో సాగునీటి పరిరక్షణ,చెరువుల సంరక్షణపై అధికా రుల సూచనలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈ సందర్భంగా ఇరిగేషన్ ఏఈ పరమేశ్వర్ మాట్లాడుతూ రైతులు సాగునీటి వనరులను సమర్ధవంతంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. అక్రమంగా నీటి తరలింపులు చేయడం వల్ల ఇతర రైతులకు నష్టం కలుగుతుందని, అలాంటి చర్యలను వెంటనే నిలిపివేయాలని హెచ్చరించారు. గ్రామాలలో జరుగుతున్న అక్రమ మట్టి తవ్వకాలపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మైనింగ్ శాఖ అనుమతులు లేకుండా మట్టి తరలిస్తే చట్టపరమైన చర్యలుతీసుకుంటామని స్పష్టం చేశారు. ఎంజిఎన్ఆర్ ఈజీఎస్ పథకం ద్వారా చెరువులు, గుంటలలో కంపచెట్ల తొలగింపు,పూడిక మట్టి తొలగింపు పనులను గ్రామ సర్పంచులు బాధ్యతగా చేపట్టాలని సూచించారు. చెరువుల పరిరక్షణతో భూగర్భజలాలు పెరిగి వ్యవసాయానికి మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల గ్రామసర్పంచ్ దేవరబోయిన ఐలయ్య, ఎంపీడీవో చండీరాణి,ఏఈఈ దుర్గానా బేగం,ఎంపీవో ఎం.ఏ.సలీం,ఆర్ఐ ప్రభుదాస్,వివిధ ఉప సర్పంచులుపాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో జాప్యంపై బిఆర్ఎస్ ధర్నా

**చిట్యాల, మే 08 (విజన్ ఆంధ్ర):**



చిట్యాల మండలం వెలిమినేడులో ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆరూరి శ్రీశైలం ఆధ్వర్యంలో రైతులు, బిఆర్ఎస్ నాయకులు రైతు వేదిక ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించి నెల రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు కేవలం 8 లారీల వడ్లు మాత్రమే కొన్నారని, అందులోనూ కేవలం రెండు లారీలకు మాత్రమే డబ్బులు చెల్లించారని మండిపడ్డారు. అధికారులు కేంద్రానికి రావడం లేదని, ఫోన్లు చేసినా ఎత్తడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మిల్లుల వద్ద కొర్రీల పేరుతో క్వింటాలుకు 5 నుండి 6 కేజీల వరకు కటింగ్ చేస్తున్నారని, కరెంటు కోతలు మరియు యూరియా కొరతతో పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు వాపోయారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొంతల రామకృష్ణారెడ్డి,జినుకల ప్రభాకర్, దేవిరెడ్డి సుధాకర్ రెడ్డి,బైకాని నరసింహ, పైళ్ల రఘుమారెడ్డి, చిర్రగోని సురేష్,ఎల్లాంల లక్ష్మయ్య,వార్డు సభ్యులు అరూరి సునిత రవి,మంకాల కుమార్, ఏనుగు శ్రీకాంత్ రెడ్డి,లోడె చిరంజీవి,మంకాల ముత్యాలు, మంకాల నర్సింహ,యువ నాయకులు పంది మణికంఠ, బైకాని స్వామి,అరూరి లింగుస్వామి,వరికుప్పల రవి, మల్లేష్,నగేష్,రూపని మల్లేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

## నాగేశ్వరావు మృతి తీరని లోటు

**గరిడేపల్లి, మే 8 (విజన్ ఆంధ్ర)**

గరిడేపల్లి మండల పరిధిలోని గానుగబండ ఉమ్మడి గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ మద్దా భాస్కర్ తండ్రి మద్దా నాగేశ్వరావు మృతి పట్ల హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం నాగేశ్వరావు భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మద్దా నాగేశ్వరావు గ్రామ ప్రజలతో ఆప్యాయంగా మెలిగే వ్యక్తి అని, గ్రామ అభివృద్ధి మరియు బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి వారి కుటుంబం ఎప్పుడూ ముందుండేదని గుర్తు చేశారు.

## అనుమానమే ఆవేశంగా మారింది

**ప్రేమించిన భార్యను కత్తితో పొడిచి హత్య.**

**కోదాడలో దారుణం.. పోలీస్ స్టేషన్ కౌన్సిలింగ్ తర్వాతే రక్తపాతం.**

**కోదాడ, మే 08 (విజన్ ఆంధ్ర):**



కోదాడ పట్టణంలో ప్రేమ వివాహంతో ప్రారంభమైన దాంపత్య జీవితం అనుమానాల అగ్నిలో దారుణంగా ముగిసింది. భార్యపై అక్రమ సంబంధం ఉందన్న అనుమానంతో ఆమెను కత్తితో విచక్షణారహితంగా పొడిచి హత్య చేసిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ కేసులో నిందితుడైన భర్తను పోలీసులు అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. కోదాడకు చెందిన మణిదీప్, శిరీషలు సుమారు ఆరు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి ఒక మగబిడ్డ కూడా ఉన్నాడు. ప్రారంభంలో సజావుగా సాగిన వీరి కాపురంలో తర్వాత విభేదాలు మొదలయ్యాయి. భార్యకు అక్రమ సంబంధం ఉందని మణిదీప్ అనుమానపడుతూ తరచూ మద్యం సేవించి ఆమెను మానసికంగా, శారీరకంగా వేధించేవాడని సమాచారం. దీంతో దంపతుల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. ఈ క్రమంలో బుధవారం మణిదీప్ తన భార్యను తిరిగి ఇంటికి పంపించాలని కోరుతూ కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించాడు. అదే రోజు కౌన్సిలింగ్‌కు శిరీష కూడా రానుందని తెలుసుకున్న అతడు,ముందుగానే దారుణానికిపథకం రచించినట్లు విచారణలో బయటపడింది. శిరీషను హత్య చేయాలనే ఉద్దేశం తో పదునైన కత్తిని వెంట తీసుకెళ్లి పోలీస్ స్టేషన్ బయట దాచిపెట్టినట్లు పోలీసులు తెలిపారు. కౌన్సిలింగ్ సమయంలో శిరీష తన భర్తతో ఇక కలిసి జీవించనని, అతనిపై కేసు నమోదు చేస్తానని స్పష్టం చేసినట్లు తెలిసింది. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన మణిదీప్, కౌన్సిలింగ్ ముగిసిన తర్వాత బయటకు వెళ్లిన శిరీషను వెంబడించాడు. రాత్రి సుమారు 8 గంటల సమయంలో కోదాడ బస్‌స్టాండ్ ఎదుట జగ్గయ్యపేట ఆటో స్టాండ్ వద్ద శిరీష ఆటో ఎక్కుతున్న సమయంలో నిందితుడు ఒక్కసారిగా కత్తితో దాడికి దిగాడు. ఛాతి, భుజం సహా శరీరంలోని పలు భాగాల్లో విచక్షణారహితంగా పొడవడంతో ఆమె తీవ్ర రక్తస్రావానికి గురైంది. స్థానికులు అడ్డుకునేందుకు ప్రయత్నించినప్పటికీ నిందితుడు ఆగకుండా దాడి కొనసాగించినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. తీవ్ర గాయాలపాలైన శిరీషను వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. ఘటనతో ప్రాంతమంతా విషాదంలో మునిగిపోయింది. విచారణలో తన భార్యపై ఉన్న అనుమానాలే హత్యకు కారణమని మణిదీప్ అంగీకరించినట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం జ్యుడీషియల్ రిమాండ్ విధించినట్లు తెలిపారు.

## మట్టి నమూనాల సేకరణపై అవగాహన

**గరిడేపల్లి, మే 8 విజన్ ఆంధ్ర:**



గరిడేపల్లి మండలంలోని గారకుంట తండా గ్రామంలో శుక్రవారం కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే)-గడ్డిపల్లి ఆధ్వర్యంలో సమగ్ర ఎరువుల యాజమాన్యంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మృత్తిక శాస్త్రవేత్త అరిగెల కిరణ్ భూసార పరీక్షల కోసం మట్టి నమూ నాలను సేకరించే విధానంపై రైతులకు వివరించారు. ప్రతి రైతు తమ భూమి భూసార స్థితిని తెలుసుకుని, దానికి అనుగుణంగా ఎరువులను వినియోగించాలని సూచించారు. ఇలా చేయడం ద్వారా ఎరువులపై అనవసర ఖర్చులు తగ్గడంతో పాటు భూసారాన్ని కాపాడుకుంటూ అధిక సుస్థిర దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. భూసార పరీక్షల ద్వారా భూమిలో పోషకాల పరిమాణంతో పాటు చౌడు, సున్నం శాతాన్ని కూడా గుర్తించవచ్చని చెప్పారు. రైతులు తమ పొలాల నుంచి మట్టి నమూనాలను సేకరిం చి కేవీకే-గడ్డిపల్లికి పంపిస్తే భూసార పరీక్షలు నిర్వహించి భూఆరోగ్య పత్రాలు అందజేస్తామని పేర్కొన్నారు. మట్టి నమూ నాల సేకరణ విధానం గురించి మరింత సమాచారం కోసం 789398 9055 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు నరేందర్ నాయక్, వెంకట్రామ్, పుల్లయ్య, సైదులు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను నిలువు దోపిడి చేస్తున్న మోత్కూరు మిల్లర్లు

### తాలు,తరుగు పేరుతో రైతుల దోపిడీ

### రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలి

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు డిమాండ్

**గుండాల, మే 8 (విజన్ ఆంధ్ర):**






మోత్కూర్ రైస్ మిల్లుల్లో తాలు,తరుగు పేరుతో రైతులను భారీగా మోసం చేస్తున్నారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు తీవ్ర ఆరోపణలు చేశారు.ధనలక్ష్మి, పరమేశ్వరి రైస్ మిల్లుల యాజమాన్యాలు మధ్య దళారులతో కుమ్మక్కై రైతుల ధాన్యాన్ని దోపిడీ చేస్తున్నాయని విమర్శించారు.కొనుగోలు కేంద్రాల్లో నెల రోజులుగా ధాన్యం నిల్వ ఉండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం ఆలస్యంగా కొనుగోళు చేపట్టడం వల్ల రైతులు ధాన్యపు రాశుల వద్దే పడిగాపులు కాస్తున్నారని తెలిపారు.ఏ గ్రేడ్‌గా ధృవీకరించిన ధాన్యాన్ని మిల్లులకు తరలించిన తర్వాత బీ గ్రేడ్ పేరుతో క్వింటాలుకు ఐదు కిలోల వరకు కోత విధిస్తున్నారని ఆరోపించారు.అకాల వర్షాలతో ధాన్యం తడిసిపోతుందనే భయంతో రైతులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్న ఆయన,జిల్లా కలెక్టర్ వెంటనే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతులతో కలిసి భారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## డబ్బుల వివాదం మహిళ హత్య

## భార్యాభర్తల అరెస్ట్.. శ్రీశైలం అడవుల్లో మృతదేహం వెలికితీత

**గరిడేపల్లి, మే 8 విజన్ ఆంధ్ర:**



గరిడేపల్లి మండలంలో మహిళ హత్య కేసుసంచలనం సృష్టించింది. ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం కోనాయి పాలెం గ్రామానికి చెందిన నాగలక్ష్మినిహత్య చేసిన కేసులో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన గోవిందు, అతని భార్య మహాలక్ష్మిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమా చారం.పోలీసులవివరాల ప్రకారం.. గత నెల 24న నాగలక్ష్మి కోనాం యి పాలెం నుంచి కోదాడకు వచ్చి నట్లు తెలిసింది. ఈ విషయం తెలుసుకున్న గోవిందు, మహాలక్ష్మి ఆమెను నమ్మించి కారులో తీసుకెళ్లినట్లు సమాచారం. అనంతరం మిర్యాలగూడ మండలం ఆళ్లగడప సమీపంలో హత్య చేసి, మృతదేహాన్ని శ్రీశైలం అడవుల్లో పడేసినట్లు విచారణలో బయటపడినట్టు తెలిసింది.నాగలక్ష్మి కనిపించకపోవడంతో ఆమె భర్త చందర్లపాడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేశారు. విచారణలో భాగంగా డబ్బుల లావాదేవీలపై అనుమానాలు వ్యక్తమవడంతో పోలీసులు ఆ దిశగా దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.నాగలక్ష్మి స్వగ్రామం కోదాడ సమీపంలోని మొగలాయికోట గ్రామం. ఆమె మొదటి భర్త మద్యానికి బానిస కావడంతో గోవిందు ఇంట్లో సుమారు ఎనిమిదేళ్లు నివసించినట్లు తెలిసింది. ఆ సమయంలో నాగలక్ష్మికి చెందిన డబ్బులను గోవిందు వినియోగించాడని, వాటిని తిరిగి ఇవ్వాలని ఆమె తరచూ అడుగుతుండేదని సమాచారం.రెండేళ్ల క్రితం తొలి భర్త మృతి చెందడంతో నాగలక్ష్మి చందర్లపాడు మండలం కోనాయిపాలెంకు చెందిన వ్యక్తిని రెండో వివాహం చేసుకుని అక్కడే నివసిస్తోంది. ఇటీవల డబ్బుల విషయంలో వివాదాలు ఎక్కువ కావడంతో ఆమెను హత్య చేసేందుకు గోవిందు, మహాలక్ష్మి పథకం వేసినట్లు పోలీసుల అనుమానంమిస్సింగ్ కేసు దర్యాప్తులో భాగంగా నాగలక్ష్మి ప్రస్తుత భర్త ఇచ్చిన సమాచారం మేరకు కాల్వపల్లికి చెందినగోవిందు, మహాలక్ష్మిపై అనుమానం వ్యక్తమవడంతో పోలీసులు విచారణ ముమ్మరం చేశారు. విచారణలో నిందితులు హత్య విషయాన్ని ఒప్పుకున్నట్లు తెలిసింది.నాగలక్ష్మి మృతదేహాన్ని పడేసిన ప్రదేశాన్ని శ్రీశైలం అడవుల్లో నిందితులు పోలీసులకు చూపించినట్లు సమాచారం. ప్రస్తుతం చందర్లపాడు పోలీసులు గోవిందు, మహాలక్ష్మిని అదుపులోకి తీసుకుని విచారణ కొనసాగిస్తున్నారు.

## బీజేపీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**సంస్థాన్ నారాయణపురం, మే 8 విజన్ ఆంధ్ర:**



భారత ప్రధాని నరేంద్ర మోదీ మే 10న హైదరాబాద్ విచ్చేస్తున్న సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, తెలంగాణ ఆకాం క్షలను నెరవేరుస్తూ రూ. 7,823 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రా రంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసేం దుకు వస్తున్న ప్రధానికి ఘన స్వాగతం పలకాలని కోరారు. తెలంగాణ ప్రజల జీవన ప్రమాణాలను పెంచే లా కాజీపేట-విజయవాడ మూడవ రైల్వే లైన్, మహబూబ్‌నగర్ ప్రాంతంలో రూ. 3,175 కోట్ల నేషనల్ హైవే పనులు, మల్లాపూర్‌లో పెట్రోలియం టెర్మినల్ వంటి ప్రగతి కానుకలను మోదీ మోసుకొస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గత 12 ఏళ్లలో రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం రూ. 12 లక్షల కోట్లు కేటాయించిందని, సుమారు 3.40 కోట్ల మందికి ఉచిత బియ్యం అందిస్తూ పేదవాడి ఆకలి తీరుస్తున్న ఆపద్బాంధవుడు మోదీ అని కొనియాడారు.మే 10న మధ్యాహ్నం 3 గంటలకు పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే ఈ సభకు యువత,మేధావులు, ప్రజలు వేల సంఖ్యలో తరలిరావాలని, దేశం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ప్రధాని మోదీ గర్జనను విజయవంతం చేయాలని రాజు యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఇది కేవలం పార్టీ సభ కాదని, తెలంగాణ అభివృద్ధి సభ అని ఆయన స్పష్టం చేశారు.

## దిగుమతి అయిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలి..

**నూతనకల్,మే 8 (విజన్ ఆంధ్ర)**



ధాన్యం మిల్లులలో దిగుమతి అయిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలని కొనుగోలు కేంద్ర నిర్వాహకులను మండల తహసిల్దార్ శ్రీనివాసరావు ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ను పరిశీలించి రెండు లారీలకు సరిపడా ధాన్యము కాంటా వేసి ఉండడంతో కాంట్రాక్టర్ తో మాట్లాడి వెంటనే లారీలను ఏర్పాటు చేయుటకు ఆదేశించారు.తాలు లేకుండా రైతులు ధాన్యమును శుభ్రపరచి నాణ్యతను పాటించాలని సూచించారు.అకాల వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున రైతులందరూ టార్పలిన్ పట్టాలను ఎప్పటికప్పుడు కప్పి ధాన్యపురాశులను భద్రపరుచుకోవాలని పేర్కొన్నారు.లారీలలో ఎగుమతి చేసిన ధాన్యమును మిల్లులలో దిగుమతి చేసుకునేటట్లుగా తాము సివిల్ సప్లై సిబ్బందితో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారుడు మృతి

**అనంతగిరి, మే 08 (విజన్ ఆంధ్ర):**



కారు ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతిచెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం అనంతగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో గలతమ్మర బండ పాలెం గ్రామానికి చెందిన దుద్దిరికి యల్లయ్య అనే వ్యక్తి వృత్తి రీత్యా డ్రైవర్ కాగా ఈ క్రమంలో ఎల్లయ్య తన తల్లి నీ కోదాడ ఆసుపత్రి నుండి ఇంటికి తీసుకువచ్చేందుకు గురువారం అర్ధరాత్రి సమయంలో తన ఫల్సర్ బండి పై తన స్వగ్రామమైన తమ్మర బండ పాలెం నుండి నుండి బయలుదేరి కోదాడ వెళుతుండగా మార్గమధ్యలో శ్రీ సీతారామ ఫంక్షన్ హాల్ వద్దకు వెళ్లేసరికి ఆ సమయంలో ఆ ఫంక్షన్ హాల్ నుండి బయటికి వస్తున్న కారు నుడ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ ఒక్కసారిగా యల్లయ్య నడుపుతున్న బండిని ఢీకొట్టగా యల్లయ్య తలకి బలమైన గాయమై అక్కడి కక్కడే మృతి చెందాడు. ఈ నేపథ్యంలో మృతుడు యల్లయ్య భార్య భవాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు. మృతునికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు.

## కులాంతర వివాహాలు సామాజిక సమానత్వానికి పునాది

**చిట్యాల, మే 08 (విజన్ ఆంధ్ర):**



కులాంతర వివాహాలు చేసుకున్న యువ జంటలు సమాజానికి ఆదర్శంగా నిలవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ,పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎస్. వీరయ్య అన్నారు.చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో జరిగిన ఎస్ఎఫ్ఐ నకిరేకల్ డివిజన్ అధ్యక్షులు అరూరి ప్రణీత్ శ్రీవాణిల కులాంతర వివాహానికి వారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కులాంతర వివాహాలు సమాజంలో సామాజిక సమానత్వాన్ని పెంపొందిస్తాయని ఆకాంక్షించారు.ఈ ఆదర్శ వివాహాన్ని అంగీకరించి ప్రోత్సహించిన ఇరువురి కుటుంబాల తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను వారు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి టి. స్కైలాబ్ బాబు, గ్రామ సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, బొజ్జ చిన్న వెంకులు, అవిశెట్టి శంకరయ్య, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్,సీపీఎం మండల నాయకులు అరూరి శ్రీను, పంది నరేష్,నెలికంటి నర్సింహా ,వివిధ ప్రజా సంఘాల నాయకులు అంతటి స్వామి, దేశబోయిన నర్సింహా, అరూరి శంభయ్య, సుర్కంటి మోహన్ రెడ్డి, అరూరి నర్సింహా, ఆడపు రమేష్, బొడ్డుపల్లి శ్రీను,గోలి సాయి కిరణ్, విఘ్నేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

## ప్రారంభమైన హనుమజ్జయంతి వేడుకలు..

**సూర్యాపేట, మే 08 (విజన్ ఆంధ్ర)**



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తహశీల్దార్ రోడ్ లో గల అతి పూరాతనమైన శ్రీ భక్తాంజనేయ స్వామి దేవ స్థానంలో శుక్రవారం కలశ స్థాపనతో శ్రీ హనుమ జయంతి పంచాహ్నిక ఉత్సవములు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు ధరూరి రామానుజాచార్యులు, ధరూరి శ్రీధరా చార్యులు శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పంచామృత అభిషేకం నిర్వహించారు. హనుమ జయంతి వేడుకలు పురస్కరించుకుని మొదటి రోజు కలశ స్థాపన, అఖండ దీపారాధన, పుణ్యహ వాచనం, కంకణా ధారణ కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కొత్త ఆంజనేయులు మాట్లాడుతూ శ్రీ భక్తాంజనేయ స్వా మి దేవాలయంలో ఐదు రోజుల పాటు హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈ నెల 9న శనివారం ఉదయం 9 గంటలకు లక్ష మల్లెల పూజ , ఈ నెల 10 ఆదివారం లక్ష నాగవల్లి దళార్చన(తమలపాకుల పూజ) ఈ నెల 11 న సుందర హోమం,108 కలశములతో అష్టోత్తర శతఘటాభిషేకం, అర్చనలు, వేద పండితులు ఫణి కుమారాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించబడును. ఈ 12న మంగళవారం హనుమ జయంతి సందర్భంగా తెల్లవారుజామున మూడు గంటల నుండి 108 పర్యాయములు హనుమాన్ చాలీసా పారాయణం, స్వామివారికి నిత్య ఆరాధన, ప్రత్యేక సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకం, నాగవల్లి దళార్చన, వెండి తమలపాకులతో అర్చన, స్వామికి ప్రత్యేక అలంకరణ నిర్వహించి పతాకాష్కరణ కార్య క్రమం నిర్వహించబడునని తెలిపారు. తదుపరి అరగింపు మంగళా శాసనం, తీర్థ ప్రసాద వినియోగం తో పాటు భక్తులందరికీ అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి ఎం.పి లక్ష్మణరావు, అర్చకులు ధరూరి పవన్ కుమార్ ఆచార్యులు, ధరూరీ శ్రీనాథచార్యులు, శ్రీకాంత్ శర్మ, శ్రీనివాసచార్యులు, భక్తులు పబ్బా రామమూర్తి, జయప్రద, కొత్త రజిని, పురం నాగరాజు, నారాయణ రావు, తోట లక్ష్మి, మద్దేకుంట్ల లావణ్య, సతీష్ పాల్గొన్నారు.

## గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ఆత్మకూర్(ఎం)మే 8(విజన్ ఆంధ్ర):**



ఆత్మకూర్ ఎం మండల పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సమితి రైతు విభాగం ప్రధాన కార్యదర్శి ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ డీసీసీబీ చైర్మన్డటెస్కేబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ రాఘవపురం సర్పంచ్ ఎరుకల యశ్వంత్ గౌడ్ మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి కోరే బిక్షపతి ఆత్మకూర్ పట్టణ వార్డు సభ్యులు గడ్డం సతీష్ గట్టు విశాల్ మండల నాయకులు నాతి రాజు గౌడ్ గట్టు శంకర్,రంగ సత్యనారాయణ కొండపల్లి అబ్బసాయిలు కూరెళ్ల వినయ్ బోడిగే వెంకటయ్య,బొక్క వెంకట్ రెడ్డి గార్ధసు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మేలు జాతరకం పశువుల పెంపకం మేలు



**చిలుకూరు మే 08 (విజన్ ఆంధ్ర ):**చిలుకూరు మండల కేంద్రం ప్రాథమిక పశు వైద్య కేంద్రం నందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక  కార్యక్రమం లో భాగంగా పశు వైద్య శిబిరాన్ని చిలుకూరు సర్పంచ్ శ్రీమతి కొల్లు పుల్లమ్మ, జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ బి శ్రీనివాసరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పశు వైద్యాధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ పశు వైద్య శిబిరము ద్వారా మేలు జాతి పశువుల నిర్వహణ వేసవి కాలం నందు పశువుల యాజమాన్య పద్ధతుల గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉచితముగా 63 పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల నివారణ క్యాంపు నిర్వహించడం జరిగినదని డాక్టర్ వీరారెడ్డి తెలిపారు. మేలు జాతి దూడల ప్రదర్శన నిర్వహించి మేలు జాతి దూడలకు  అలాగే పాల పోటీలు నిర్వహించి సంవత్సర కాలంలో అధికంగా పాలు పోసిన రైతులు  సుజాత, సురేష్ లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో  డాక్టర్ పి పెంటయ్య అసిస్టెంట్ డైరెక్టర్, వైస్ సర్పంచ్ బెల్లంకొండ నాగయ్య, చిలుకూరు ఏ ఒ శ్రీధర్, చిలుకూరు మత్స్య సంఘం సొసైటీ అధ్యక్షులు చిలుకూరు మండల గోపాల మిత్రలు, సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పంట మార్పిడి పై రైతులకు శిక్షణ..

**నూతనకల్, మే 8 (విజన్ ఆంధ్ర):**



మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామం లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం ద్వారా నూతన వరి వంగడాలు, సేంద్రియ వ్యవసాయం,పంట మార్పిడి పై రైతులకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం (పి జె టి యు) తెలంగాణ వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం శాస్త్రవేత్తలు డాక్టర్ పి రజనీకాంత్, డాక్టర్ ఎస్ శ్రీనివాస్ నేతృత్వంలో వానాకాలం సీజన్ కు ముందు రైతులు విత్తన రకాల ఎంపికలో తీసుకోవలసిన జాగ్రత్తలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు రసాయన ఎరువులను మితిమీరి వాడడం వల్ల భూసారం తగ్గుతుందని, రసాయన పిచికారీలో తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. నీటిని పొదుపుగా వాడుకుంటూ పంటల సాగును ప్లాన్ చేసుకోవాలని సూచించారు వానకాలం సీజన్లో డిమాండ్ ఉన్న పంటలు ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కృష్ణ కాంత్ ఉద్యానవన అధికారి వి ప్రమిత గ్రామ సర్పంచ్ పాండవుల లింగయ్య,పెదనెమిల ఉపసర్పంచ్ వల్లమల్ల నరేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు మౌనిక,జానయ్య,సాయి ప్రసాద్, భవ్య,రైతులు గుర్రం మల్లారెడ్డి, రాచకొండ అయోధ్య,గంట రమేష్, బాధావత్ రవి,గుర్రం ఉప్పల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం..

**నూతనకల్,మే 8 (విజన్ ఆంధ్ర):**



లయన్స్ క్లబ్ నూతనకల్ వారి ఆధ్వర్యంలో నూతనకల్ వైద్య బృందం సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్యాన్ని అందించడం అభినందనీయమని సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్య, వైద్య, సామాజిక సేవా కార్యక్రమాలను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తూ పేద ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న లైన్స్ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహించాలని దానికి తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. శిబిరంలో 50 మందికి పరీక్షలు నిర్వహించే 13 మందికి ఆపరేషన్ అవసరమని నిర్ధారించి వారిని ఆసుపత్రికి తరలించినట్లు వైద్య బృందం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి,క్లబ్ అధ్యక్షులు బందు కృష్ణయ్య,కార్యదర్శి నాగం సుధీర్ రెడ్డి,ప్రోగ్రాం చైర్మన్ నాగుల్ మీరా,బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సాబాది వెంకటరెడ్డి,ఏలేటి నారాయణరెడ్డి,ఇమామలి, రామకృష్ణారెడ్డి,మేడిపల్లి శ్రీనివాస్,మాత హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని ఒకరు మృతి.. మరొకరికి గాయాలు..

**మిర్యాలగూడ ,మే08 (విజన్ ఆంధ్ర)**



కారు ఢీకొని మహిళ మహిళ మృతి చెందిమరొకరికిగాయాలు అయిన సంఘటన మండల పరిధిలోని వెంకటాద్రివాలెంలో చోటుచేసుకుంది. మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ ఎం. లక్ష్మయ్య తెలియజేసిన వివరాల ప్రకారం, శుక్రవారం నాడు సాయంత్రం వెంకటాద్రిపాలెం గ్రామ పరిధిలో జప్తివీరప్పగూడెం రోడ్డులో బుడ్డితండా,రాజేంద్రనగర్కు చెందిన ధనవత్ వెంకటేష్, అదే గ్రామానికి చెందిన ధనవత్ లక్ష్మి కలిసి మోటార్ సైకిల్ పై మిర్యాలగూడకు వస్తుండగా వెంకటాద్రిపాలెం గ్రామ శివారు వద్దకు చేరుకున్న సమయంలో షిఫ్ట్ కార్ డ్రైవర్ నిర్లక్ష్యంగా వేగంగా వాహనం నడుపుతూ మోటార్ సైకిల్ను బలంగా ఢీకొనడం జరిగిందని,ఈ ప్రమాదంలో వెనుక కూర్చున్న ధనవత్ లక్ష్మి వయసు 60 సంవత్సరాలు తలకు తీవ్రమైన గాయాలు కావడం జరిగిందని వెంటనే మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగ అక్కడి నుండి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్కు తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించడం జరిగిందని తెలియజేశారు. ఈ ఘటనపై మిర్యాలగూడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పిఎన్ డీ ప్రసాద్  సంఘటనా స్థలాన్ని సందర్శించారు. ఫిర్యాదు అందుకున్న వెం టనే కేసు నమోదుచేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలియజేశారు.

## పాడి పశువులకు వచ్చే వ్యాధులపై అవగాహన సదస్సు

**గరిడేపల్లి మే 8 విజన్ ఆంధ్ర**

గరిడేపల్లి మండలంలోని కల్మలచెరువు గ్రామంలో ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా సమగ్ర పశువైద్య చికిత్స మరియు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బచ్చలకూరి శ్రీను ప్రారంభించారు. ఈ సందర్భంగా కల్మలచెరువు, పొనుగోడు, గడ్డిపల్లి గ్రామాల పశువైద్య అధికారులు సురేష్, బిందు, శ్రీకాంత్ పాడి రైతులకు వేసవి కాలంలో పశువులకు వచ్చే వ్యాధులు, వాటి నివారణ చర్యలు, పశుగ్రాస నిర్వహణ, వేసవిలో పశువుల సంరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. వేసవిలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా పశువుల ఆరోగ్యంపై ప్రభావం పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పశువులకు శుభ్రమైన నీరు, పోషకాహారం అందించడంతో పాటు పశువుల షెడ్లలో చల్లదన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణారెడ్డి, దాసరి లక్ష్మయ్య, పోలబోయిన ధనమూర్తి, గట్టిగుప్పుల వెంకటరమణారెడ్డి, మూలగుండ్ల సైదిరెడ్డి, దాసరి శ్రీనివాస్, అమరవరపు బాలయ్య, నరేందర్, పున్న రాములు తదితర రైతులతో పాటు బొత్తలపాలెం, గానుగుబండ, సీట్ల తండా గ్రామాల పాడి రైతులు పాల్గొన్నారు.

## 11 నుండి మోడల్ స్కూల్ లో వేసవి శిక్షణ శిబిరం

**దామరచర్ల, మే :8 ( విజన్ ఆంధ్ర ):**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన వేసవి శిక్షణ శిబిరాలను మండలం లోని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండలం లోని బొత్తల పాలెం మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పోతురాజు నరహరి చెప్పారు. శుక్రవారం ఆయన విలేకరుల తో మాట్లాడారు .విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రిన్సిపల్ చెప్పారు. ఈ సమ్మర్ క్యాంప్ లో విద్యార్థులకు ఆహ్లాదకరమైన డ్యాన్స్, సంగీ తం, గణితం నేర్పించడం జరుగుతుందని, వీటితోపాటు చిత్రలేఖనం, కంప్యూటర్ క్రియేటివ్ యాక్టివిటీస్ , ఇండోర్, అవుట్డోర్ గేమ్స్ నేర్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాలన్నీ ప్రిన్సిపల్ మరియు ఉపా ధ్యాయ బృందం పర్యవేక్షణలో కొనసాగుతాయని మండలంలోని వివిధ పాఠశాలకు చెందిన 6వ తరగతి నుండి 9వ తరగతి చదువుతున్న విద్యా ర్థులు ఈ శిబిరంలో పాల్గొనడానికి అర్హులు అని అన్నారు. ఈ శిక్షణ శిబిరం మే 11వ తేదీన ప్రారంభమై మే 25వ తేదీ వరకు నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ శిబిరానికి హాజరయ్యే విద్యార్థులకు స్నాక్స్ సదుపా యం కలదని ఇందులో చేరాలనుకున్న విద్యార్థులు వివరాల కోసం ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు ప్రిన్సిపల్ పోతురాజు నరహరి ఫోన్ నెంబర్:7013465178 సంప్రదించాలని వివరించారు.

## ఆడబిడ్డ వివాహానికి 10,116 అందజేసిన కాటం వెంకన్న

**చిట్యాల, మే 08 (విజన్ ఆంధ్ర):**



చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబీకుడు ఓర్సు రాజు కుమార్తె వివాహానికి, తిరుమలనాథ స్వామి దేవస్థానం చైర్మన్ ఓర్సు రాజకుమార్ తన ఎన్నికల వాగ్దానంలో భాగంగా ప్రకటించిన రూ. 10,116/- ఆర్థిక సాయాన్ని శనివారం నాడు పెద్దకాపర్తి సర్పంచ్ కాటం వెంకటేశం చేతుల మీదుగా ఈ నగదును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలకు తమ వంతు సాయం అందించడం సంతోషంగా ఉందని,రాజకుమార్ తన వాగ్దానానికి కట్టుబడి ఈ సాయం అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఓర్సు సైదులు,ఏర్పుల నరసింహ, శిరస్సు రవి,ఓర్సు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

**దామరచర్ల:మే 8 ( విజన్ ఆంధ్ర ):**



దామరచర్ల మండలం లోని  కొండ్రపోల్ మత్స్య కార్మిక సహకార సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక శుక్రవారం  ఏకగ్రీవంగా జరిగింది.. గౌరవ అధ్యక్షులుగా కీర్తిశేషులు నల్ల మేకల లింగయ్య,. అధ్యక్షుడిగా నల్ల మేకల పిచ్చయ్య, ఉపాధ్యక్షులుగా ఈద రామయ్య, ప్రధాన కార్యదర్శిగా తోకల గోపి, కార్యవర్గ సభ్యులుగా నల్ల మేకల పాపమ్మ,పిట్టల మంగమ్మ,ఆంకర్ల నాగరాజు,బొడ్డు రామసేదా,  నూతి శ్రవణ్,దయ్యం నాగేందర్ లు ఎన్నికయ్యారు ఈ ఎన్నిక సహకరించిన ముదిరాజ్ సంఘం సంఘం నాయకులు నల్ల మేకల ఓంకార్, బొమ్మ కంటి హరిబాబు,పిట్టల రాములు, కొండ వీరయ్య,నూతి సైదులు, కాశబోయిన హనుమంతు, మరియు గ్రామ పెద్దలు నల్లమేకల అంజి,నల్లమేకల మట్టయ్యలకు నూతన పాలకవర్గం ధన్యవాదాలు తెలియజేశారు.

